ధర్మవరమున
ఇండ్లస్థలాల అమ్మకము

అనంతపురంజిల్లా, ధర్మవరం రైలేజంక్షన్ దగ్గఱ ఎలెక్ట్రిక్ సబ్ స్టేషనుచుట్టు నున్న, ఉజ్జ్వలమైన భవిష్యత్తుగల్గు ఇండ్లస్థలాలు అమ్మబడును కొన గోరువారు ధర్మవరం పెంకాయల వ్యాపారి సీరిపి రామయ్యతో సంప్రతించండి

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 491

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

గురువారం 25-1-1962 ✱ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

లలిత కోకిల
అగరువత్తులు
ఎన్.కె.సుబ్బయ్యశెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

కాశ్మీర్‌వివాదంలో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు బ్లాక్ మధ్యవర్తిత్వం

భారత పాకిస్తాన్ ప్రభుత్వాలకు శ్రీ కెనెడీ ప్రతిపాదన

అమెరికా అధ్యక్షునికి అసలు సమస్య అంతుపట్టలేదని అభిజ్ఞుల వ్యాఖ్య

యుద్ధాన్నితే ఉత్తమ పరిష్కార మార్గం: మధ్యవర్తిత్వాన్ని ఢిల్లీ నిరాకరించే సూచన

న్యూయార్కు, జనవరి 24

కాశ్మీర్ వివాదంలో భారత పాకిస్తానులమధ్య మధ్యవర్తిగావ్యవహరించేటందుకు ప్రపంచబ్యాంకు అధ్యక్షుడైన శ్రీ యూజిన్ బ్లాక్‌ను అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడి సూచించినట్లు తెలుస్తోంది.

యూజిన్ బ్లాక్ యిరువర్గాలకు సమ్మతమయ్యేవ్యక్తి అని శ్రీ కెనెడి భావిస్తున్నారట

శ్రీ యూజిన్ బ్లాక్‌ను భారత్ పాకిస్తానులతో సహా వెనుకబడిన రాజ్యాలన్నీ తమకు మంచిస్నేహితుడని అనుకుంటారు. ఆయన వెనుక నదీజలాల వివాదాన్ని విజయవంతంగా పరిష్కరించారు కూడా కాని మధ్యవర్తిత్వం వహించడం ముఖ్యంగా కాశ్మీర్ భూభాగంపై ఒకరాజ్యం హక్కును విడగొట్టి పరిష్కరించే విషయంలో [illegible] సమస్యేనని భావిస్తున్నారు

అదీగాక కొందరు రాజనీతిజ్ఞులు, అభిజ్ఞులు, భారత్‌కు యీ సూచన అంతిగా నచ్చకపోవచ్చునే అనుకుంటున్నారు

భారత్ పాకిస్తాన్ మధ్య నదీజలాల సమస్యను పరిష్కరించేటందుకు శ్రీ బ్లాక్ చేసిన ప్రయత్నాలను అందరూ హర్షించారు. కాని ఆయన నిష్పక్షపాతి కాశ్మీర్ రగడలోనికి యీడిస్తే యిందులోగల అనేక రాజకీయ క్లిష్టతలను ఎదుర్కొని పూర్తిబాధ్యతలను తీసుకుని పెట్టుకు కూలబారా? అనేది సందేహాస్పదం

ఒకవేళ ఆయనను యిమమించినందున రాజీమాట అటుంచి, యిరువైపులకు స్నేహితునిగా వుంటున్న ఆయన అదికోల్పోయి, లేనిపోని అపార్థాలకు అభిప్రాయభేదాలకు కారణభూతుడవుతారా? అనేదికూడా ఆలోచించాలి "కెడెంచి మేలెంచు" అన్నారు గనుక అలా జరిగితే ఎవ్వరికి ప్రయోజనం లేకపోగా యిరుపక్షాల మైత్రిని పెంపొందించుకోవాలనే అమెరికా అభిప్రాయం కూడా నెరవేరదు

శ్రీ కెనెడీ యీ సూచన చేయడానికి కారణం బహుశా ఆయన, కాశ్మీర్ సమస్యను కాబినేలోని అత్యంత క్లిష్టతలను పూర్తిగా అవగాహన చేసుకుని వుండరు. కాశ్మీర్ సమస్యను, భారతి ఉపఖండం రెండు ముక్కలుగా విభజింపబడినప్పుడు ఉత్పన్నమైన విషమ సమస్యగా గుర్తించడం ఒకటే ఈ విభజనను పురస్కరించుకుని పరస్పర భారతీకరణలోని శాంతికి భంగకరమైన పరిస్థితులు దొలంతెచ్చాయనే అనే దొంతిమాత్రమూ తలయెత్తడం భారత్‌కు యిష్టంలేకపోవడం రెండు; వీటిని బాగా ఆలోచించాలి అమెరికా, బర్లిన్ వివాదాలలోకి, మళ్లీ ఒక భూభాగంపై ఎవరి అధికారం వున్నదీ ఎవరి పరిపాలన జరుగుతున్నదీ అనే విషయాలు అంతిగా పట్టించుకోని సైజం యీ సమస్యలోకూడా వుంటుందని శ్రీ కెనెడీ భావించి, యీ సూచన చేశారేమో?

అదీగాక "కాశ్మీర్ కాస్తీ చ్చు" వ్యవహారంలో ఆయనకు చేదుగా యేలాంటి సంబంధం అనుభవితంలేదు గనుక ఆయన యిలా తొందరపడి శ్రీ యూజిన్ బ్లాక్‌ను సూచించి వుండొచ్చును, తద్వారా యీ సమస్యను తేలికపడ్డ కనీసం తగ్గించగలమని ఆయన అనుకుని వుండొచ్చునని" పరిశీలకులు, రాజకీయవిజ్ఞులు మొదలైన వారాలు జాతు ఈ హోగా గాలం అందజాలు చేస్తున్నారు

అమెరికాకు యీసమస్య కొంతలో పచ్చివెలక్కాయలాగుందనే భావం ఇక్కడ చాలామంది పడిగట్టారు అటు ఆయూబ్ ఖాన్ అమెరికా కిమ్యూనిజాన్ని ఎదుర్కొనేందుకు ఇచ్చిన మూర్ఖాయుధాలను పట్టుకుని బాటిని అందుకోవడానికి ప్రయోగిస్తానంటూ బెదిరిస్తున్నాడు ఇటు అమెరికాకు అదర్శాలతోను ఆశయాలతోను సంధిభావం పామరస్యతా పెంపొందించుకుని మైత్రితో జరిగే భారత్, ప్రస్తుతం అమెరికా మొగ్గుగనుక కొన్ని అటువున్న కొద్దుకుంటున్నది పాకిస్తాన్

ఇటువంటివిషమపరిస్థితులలో చిక్కుకుండిన విప్పాలని శ్రీ కెనెడీ ప్రయత్నించేస్తున్నారు,

ఈ సమస్య అనుకున్నంత సులువుగా ఇవ్వడిప్పుడే యీ విధంగా తేలదని యిక్కడివర్గాలు విశ్వసిస్తున్నాయి

యిది జరుగుతే జరిగే సంప్రతింపులద్వారా పరిష్కారమవ్వాలి లేదా కొన్నాళ్లు యిలాగే పాగి కాలప్రభావంచేత ఒకగట్టుకుచేరాలి ఇందుకు యథాసాధ్యమైన పరిస్థితులను యథాతథంగా వుంచే సమితి విధానమే మంచిదని అభిజ్ఞులు విజ్ఞులు తెలపిస్తున్నారు

నెహ్రూకు కెనెడీ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 28 అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్ నిన్న రాత్రి ప్రధాని శ్రీ నెహ్రూను కల్సుకుని ఆయన అధ్యక్షుడు కెనెడీ ప్రత్యేకంగా రాసిన లేఖను అందించి ఒక గంటసేపు ఆయనతో సమాలోచనలు జరిపారు

అమెరికా కాశ్మీరు వివాదంపై తన అభిప్రాయాన్ని వెల్లడిగా ఈ లేఖలో తెలియజరచిందని భావిస్తున్నారు భారత్ ఎన్నికల కార్యక్రమంలో మునిగివుండి, ఈ సమస్య మండలిలోనికి రాకూడదనే గట్టి వైఖరినవలంబిస్తున్న తరుణంలో, అమెరికాకూడా యీ వివాదం మండలిలో తలఎత్తడాన్ని సమంజసంగా భావించదని పరోక్షంగా స్పష్టంచేసినట్లు భావిస్తున్నారు

అభిజ్ఞవరాలు పాకిస్తాను యీ సమస్యను మండలి ఎగుటకు తెచ్చినదగ్గుంటే అమెరికా యీవిషయంలో చాలా ప్రముఖపాత్ర వహిస్తున్నది అంతేకాదు. మండలిలోగాక యీ వివాదాన్ని [illegible] దిండులద్వారా పరిష్కరించుకోవాలని ఆశాంక్షిస్తోంది.

అమెరికాకు ప్రధాని శ్రీ నెహ్రూకు మధ్య జరిగిన పత్రాలు శ్రీ కెనెడీ శ్రీ నెహ్రూలు తాము ప్రపంచ సమస్యల విషయంలోను, తదితర పరస్పర ఆసక్తికరమైన సమస్యల గురించి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోవాలి అనుకున్నారట. అవిర్ణయానుసారమే వీరుభయులమధ్య సమాచార లేఖావళి జరుగుతున్నదని భావిస్తున్నారు

పాకిస్తాన్ వైఖరి

కరాచీ, జనవరి 24, కాశ్మీర్ వివాదం పరిష్కరించేటంగుకు అటు పాకిస్తాను యిటు భారత్‌కు సమ్మతంగా వుంటే వ్యక్తి ఒకరు తన పలుకుబడి ప్రయోగించి మధ్యవర్తిత్వం నెరపడానికి మీరు ఉద్యోగులు, అంగీకరిస్తారా? అని భారత్ పాకిస్తానులను అడుగుతూ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు, భారత ప్రధాని శ్రీ నెహ్రూకు, లేఖలు రాసినట్లు నిన్న రేడియో పాకిస్తాను ప్రకటించింది

శ్రీ కెనడీ రాసిన లేఖకు తమ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అప్పుడే సమాధానం కూడా పంపేసినట్లు ఆ రేడియో సమాచారం చెప్పింది

ఈ సూచన "చాలా నిర్మాణాత్మకమైనది" అని ఒక విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు "కాని భారత్ వైఖరి రాకి రవడానికి వ్యతిరేకంగా వుంటుందనే వుద్దేశంలో పాకిస్తాను మండలికి పోకపంటోంది" అని ఆయన చెప్పారు



అధికారాన్ని ప్రజాయత్తం చేసేందుకు అంగోలాలో ఎన్నికలు

సమితిలో భారత్ సహా 40 ఆఫ్రేషియా రాజ్యాల తీర్మానం: దమననీతి ఆపి ఖైదీలను విడుదలచేయాలని విజ్ఞప్తి

విశ్వరాజ్యసమితి, జనవరి 24

అంగోలియనులకు అధికారం అప్పగింత పెట్టటం దృష్ట్యా అంగోలాలో ఎన్నికలు జరిపి ప్రజలచే స్వేచ్ఛగా ఎన్నికైన ప్రతినిధులతో రాజకీయ సంస్థలు ఏర్పాటు చేయాలని పోర్చుగల్‌ను అర్థిస్తూ ఆఫ్రేషియా రాజ్యాలు నిన్న సమితి సర్వప్రతినిధి సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

అంగోలాలో ఆర్థిక రాజకీయ సాంఘిక సంస్కరణలను బహుళంగా అమలుజరుగాలని ఈ ముసాయిదా తీర్మానం పోర్చుగల్‌ను అర్థించింది

అంగోలియన్ ప్రజల స్వయంనిర్ణయాధికారాన్ని, స్వాతంత్ర్యం పొందే హక్కును ఈ తీర్మానం పునరుద్ఘాటించింది

పోర్చుగల్‌కు ఆయుధాలు సరఫరా చేయరాదనీ, ఆర్థిక దౌత్యసంబంధమైన ఆంక్షలు విధించాలనీ పోలెండు బల్గేరియాలు గతవారం ప్రతిపాదించినతీర్మానాలకి ప్రస్తుత ఆఫ్రేషియన్ రాజ్యాల తీర్మానం ప్రత్యామ్నాయమైనది

ఆఫ్రేషియన్ తీర్మానం పోర్చుగల్‌పై ఆంక్షలు విధించాలని కోరడం లేదుకాని అంగోలియనుల సంక్షేమం చేయటానికి వినియోగపడే ఏ విధమైన పథకమూ ముద్దరు ఇవ్వవలదని ఈ తీర్మానం అన్ని రాజ్యాలనూ అభ్యర్థించింది

ఆఫ్రేషియా రాజ్యాల తీర్మానాన్ని భారత్‌తో సహా 40 రాజ్యాలు ప్రతిపాదించాయి. ఒక సంప్రతింపుల సమితిని యిమితమైన సమితి అంగోలా ఉపసంఘాన్ని ఇకముందు కూడా ఉంచాలనీ, ఉపసంఘపర్యటనాన్ని కనుండికి పెంచాలనీ ఈ తీర్మానం కోరింది

అంగోలా పరిస్థితిని దర్యాప్తుచేయవలసిందని ఆఫ్రేషియన్ ఈ ఉపసంఘం కానుంగోలా వెళ్ళటానికి పోర్చుగల్ అనుమతిని సంపాదించుకోలేక పోయింది ఉపసంఘాధ్యక్షుడు సెనోర్ కార్లోస్ వలసన్ (బొలీవియా) ఈ సందర్భంలో లిస్బన్‌వెళ్ళి పోర్చుగల్ అధికారులతో సంప్రతింపులు జరిపినా ప్రయోజనం లేకపోయింది

ఉపసంఘం తన కాలపరిమితిలోగా అంగోలాలో పోర్చుగల్ అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శించింది

అంగోలా సమస్యను ఎప్పటికప్పుడు దృష్టిలో ఉంచుకోవాలని భద్రతామండలిని ఆఫ్రేషియా తీర్మానం అర్థించింది స్వాతంత్ర్యంపై పురోగమిస్తున్న వివిధదేశాల ప్రగతిని పరిశీలించి నివేదిక సమర్పించటానికి సమితిచే ఇటీవల నియమితమైన 27 రాజ్యాల ఉపసంఘంచే అంగోలా సమస్యను పరిశీలింప చేయాలనికూడ ఈ తీర్మానం అర్థించింది

ఉపసంఘానికి సహకారం ఇవ్వని పోర్చుగీసు చర్యను ఈ తీర్మానం నిరసించింది

అంగోలా ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని, స్వాతంత్ర్య హక్కును పోర్చుగల్ నిరంతరం నిరాకరించటంవల్ల అంతర్జాతీయ ఉద్రిక్తతకు కారణంగా ఆలజాలం కాగలదని శాంతికి నిరంతర ప్రమాద హేతువనీ నివారిస్తూ ఈ తీర్మానం పోర్చుగల్‌ను లొంగ తీసుకురావటానికి అన్ని పద్ధతులూ తమ పజలకుబడిని వినియోగించాలని అర్థించింది

రాజకీయ ఖైదీలందరిని పోర్చుగల్ విడుదలచేయాలనీ, అణచివేత కార్యక్రమాలను వెంటనే నిలిపివేయాలనీ ఈ తీర్మానం అర్థించింది

తీర్మానాన్ని ఈ క్రింది దేశాలు ప్రతిపాదించాయి భారత్, ఆఫ్ఘనిస్తాన్, బర్మా, కంబోడియా, కామెరూన్, సిలోన్, ఘానా, కాంగో (బ్రెజవిల్లీ), కాంగో (లియొపోల్డ్‌విల్లీ), సైప్రస్, ఇథియోపియా, ఘనా, గినియా, లావోస్, లెబనాన్, లైబీరియా, లిబియా, మాలి, మారిటేనియా, మంగోలియా, మొరాక్కో, నేపాల్, నిగర్, నైజీరియా, పాకిస్తాన్, పోలండ్, రొమేనియా, సెనెగల్, సిరియా, సోమాలియా, సుడాన్, టాంగన్యికా, టునీషియా, సంయుక్త అరబ్ రిపబ్లిక్, అప్పర్ వోల్టా, యెమెన్

పాలపిండిపై నిషేధం

మద్రాసు, జనవరి 24 మధ్యాహ్నిక భోజన పథకమ్రింద ఏరూపంలోను అమెరికన్ సంస్థలు పథకరాజేసిన పాలపిండిని వాడకూడదని మద్రాసు ప్రభుత్వము జిల్లా అధికారులకు విద్యాసంస్థలకు పుత్రర్వులు జారీచేసింది

ఈ పాలపిండితో తయారైన పెరుగు అన్నము తిన్న 40 మంది బడిపిల్లలకు జబ్బుచేసినట్టు, అందులో ముగ్గురుపిల్లలు మరణించినట్టు తమకు సమాచారం అందినట్టు ప్రభుత్వము జారీచేసిన పత్రికా ప్రకటనలోవుంది

ఆంధ్రలో కాంగ్రెసుకు పోటీలేని తొలి గెల్పు

కోయిలకుంట్లనుంచి బి. వి. సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక: డమ్మీ ఉపసంహరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 24:

ఆంధ్రప్రదేశ్ నుండి శాసనసభ ఎన్నికల్లో తొలివిజయం కర్నూలుజిల్లా, కోయిలకుంట్ల నియోజకవర్గమునుండి లభించనున్నది

ఈ నియోజకవర్గములో డమ్మీగా నామినేషన్ వేసిన మరొక అభ్యర్థి ఉపసంహరించుకొన్నందున కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పోటీలేకుండా ఎన్నికఅవుతారు. శ్రీ సుబ్బారెడ్డి పోటీలేకుండా ఎన్నికైనట్లు అధికారరీత్యా ఉపసంహరణలకు నిర్ణయించిన గడువుతీరిన తరువాత ప్రకటిస్తారు.

ఉపసంహరణలు

ఆంధ్రప్రదేశ్‌లోని 48 లోకసభ స్థానాలకు దాఖలైన 204 అభ్యర్థన పత్రాలలో 4 సమితహా మిగిలినవన్నీ క్రమంగా వున్నట్లు రిటర్నింగు అధికారులు నిర్ణయించారు నిర్ణయం వెలువడిన తరువాత మిగిలిన వారిలోగింటిలో కేంద్రమంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ పోటీచేస్తున్న నిజాంబాదుగు నియోజకవర్గములో ఒకటి, శ్రీకాకుళము నియోజకవర్గమునుండి మూడు వున్నాయి

ప్రధాన ఎన్నికోద్యోగి కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా 800 శాసనసభ స్థానాలకు దాఖలైన 1625 నామినేషనులలో ఇంతవరకు 18 మంది అభ్యర్థుల పత్రాలు నిరాకరింపబడినట్లు తెలుస్తున్నది వీరిలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పోటీచేస్తున్న పెద్దపల్లి నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ముల్లారెడ్డి అభ్యర్థన పత్రముకూడా వుంది.

ఆంధ్రపత్రిక
రిపబ్లిక్ వార్షికోత్సవ
సంచిక

జనవరి 26-వ తేదీగల ఆంధ్రపత్రిక ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో రిపబ్లిక్ వార్షికోత్సవసంచికగా వెలువడుతుంది

ఎక్కువ పేజీలు: వెల 15 న.పై.
మే నే జరు.

పాకిస్తాన్‌తో యుద్ధం భారత్ ఆకాంక్షకాదు

నెహ్రూ హామీ: యుద్ధాన్ని రెచ్చగొడితే మాత్రం పూర్తిగా ఎదుర్కొంటామని ప్రధాని హెచ్చరిక

ఫీరోజ్‌పూర్, జనవరి 24 భారత్ పాకిస్తాన్‌తో యుద్ధానికి పోదు. కాని పాకిస్తాన్ యుద్ధాన్ని ప్రారంభిస్తే పూర్తిగా ఎదుర్కొంటుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు

80 వేల మంది పోజరయిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రధాని నెహ్రూ యింకా యిలా అన్నారు

పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలు పెట్టుకోవడానికి భారత్ పలుమార్లు ప్రయత్నించింది కాని పాకిస్తాన్ పాలకులు భారత్‌తో ఘర్షణ పడటమే తమ ప్రధాన వృత్తిగా పెట్టుకున్నట్లు కనపడుతుంది. మనపట్ల పాకిస్తాన్ పాలకులు అనవసరమైన నిరంతర విరోధవైఖరితో మనము కొన్ని సమయాల్లో విసిగిపోయాము భారత్‌తో స్నేహపద్ధతిగా వుండాలనే ప్రాథమిక విషయాన్ని పాకిస్తాన్ పాలకులు తెలుసుకోలేక పోవడము చాలా విచిత్రము భారత్ విధిజనజరిగి, పాకిస్తాన్‌ను ఏర్పాటు చేయబడటము మన దురదృష్టము ఇందుకు పరోక్షమూ లేక మనము అంగీకరించాము విధిజనాంతరము [illegible] పత్యాంబంధాల కర్థిలాలని మనము వాంఛించాము దురదృష్టవశాత్తు అలా జరుగలేదు పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలకు మనము మాత్రము కృషి చందవలేకుండా ప్రయత్నించాము కాని పాకిస్తాన్ పాలకులు ఎప్పుడూ భారత్‌తో విరోధ ఘర్షణలంటూ మాట్లాడుతున్నారు. మనపట్ల విరోధం వహించడం కంటే వాళ్లకు వేరే పని లేనట్లున్నది ఇక్కడ మనము చందవర ప్రణాళికలను అమలు జరుపుతూ అభివృద్ధిని సాధిస్తున్నాము పాకిస్తాన్‌లో మాత్రము హిందూస్తాన్‌తో ఘర్షణకు సంబంధించినమాటలే ఒక్కొక్కప్పుడు వాళ్లు కాశ్మీరు సమస్యను చర్చల్లోకి లాగుతారు కాశ్మీరు సమస్య అలజడిని తగ్గిస్తామని కాని ఎప్పుడు కూడా పాకిస్తానీలు ప్రయత్నించినట్లు కనపడలేదు

అయితే పాకిస్తాన్‌కు మన సమాధానమేమిటికి పాకిస్తాన్‌తో యుద్ధానికి మేము లోము పాకిస్తాన్ యుద్ధము ప్రారంభిస్తే మనము యుద్ధాన్ని పూర్తిగా ఎదుర్కొంటాము అనేక మన సమాధానము,

పాకిస్తాన్ ఉద్దేశాలు సమ్మతమైనవి గానివిగావున్నవిగనుక భారత్‌యుద్ధ సైన్యాన్ని ఉంచవలసి వచ్చింది. పాకిస్తాన్ పాలకులు తాము నిరుపయోగమైన పంథాను అనుసరిస్తున్నామని తెలుసుకునే కాలము వస్తుందని నేను యింకా ఆశిస్తున్నాను. పాకిస్తాన్‌తో యుద్ధము కోరడము లేదనిమనము పదేపదే చెప్పాము కాని బెదిరింపులకు భయపడము. పాకిస్తాన్ పాలకులు ఈ ప్రాథమిక విషయాన్ని అర్థము చేసుకోలేదు"

భారతీయ మతపార్టీలు ఇందుకు కారణం

భారత్‌పట్ల పాకిస్తాన్ విరోధవైఖరి భారత్‌లోని మత సంబంధమైన పార్టీలను కొంతవరకు నిందించవలసి వుంది ఈ హిందూ మతపార్టీలు పాకిస్తాన్‌ను భారత్‌తో విలీనం చేయడం ద్వారా అఖండ హిందూస్తాన్ ఏర్పాటుచేయాలంటూ వ్యర్థ ప్రసంగాలు చేస్తున్నాయి

అశోకుడి పథకానికి అడ్డంగా చేసిన కమ్మెపైగుర్రుకూ శ్రీ నెహ్రూ "ఇది అసాధ్యమైన విషయము ఇలా మాట్లాడటము అక్రమము, వ్యర్థమూను "మాడండి, పాకిస్తాను స్వాధీనం చేయాలని భారత్ చూస్తున్నది" అని పాకిస్తాన్ పాలకులు చెప్పడానికి మాత్రమే ఈ వ్యర్థ ప్రసంగాలు అక్కరకొస్తాయి

పాకిస్తాన్ తివంతకు కాశ్మీరాన్ని భారత్‌లో చేరదలచినాకూడా భారత్ పాకిస్తాన్‌కు తీసుకోడు మనపై భారాన్ని మనము ఎంగుకు పెంచుకోవాలి.

మతసంబంధమైన పార్టీలకు విశేషము బహుశా మతపార్టీలకాళ్లు ఎప్పుడూ బాధ్యతతో రహితంగా మాట్లాడుతూనే వుంటారు ఒక్కొక్కప్పుడు పైకాస్తా దాడిచేయాలని, అక్కడికి పైకాస్తాంతు పంపాలని మాట్లాడుతారు. ఈ మతపార్టీలు, మతప్రచారంపట్ల, ప్రజలు జాగరూకులై వుంటారని ప్రజల్లో ఆసక్తతను కల్పించేవిధంగాను, ఉద్రేకాలు లేచే విధంగాను ఈ పార్టీ లవాళ్లు ప్రసంగధోరణివుంది ఆర్థిక వ్యవహారాలలోగాని, అభివృద్ధిలోగాని లేక ప్రజాకళలలోగాని, ఈ పార్టీ లవాళ్లకు ఎలాంటి సంబంధంలేదు"

ఆరిగ రామస్వామికి పోటీలేని గెలుపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 24: కాంగ్రెసుకు పోటీలేకుండా రాష్ట్ర శాసనసభలో మరొక స్థానము కాసున్నది వికారాబాద్ హరిజన్ రిజర్వు స్థానమునుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అరిగె రామస్వామిని కాంగ్రెస్ డమ్మీగా వున్న అభ్యర్థి ఉపసంహరించుకుంటున్నందున పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. జనరల్ స్థానమునుంచి ఒకటి, రిజర్వుస్థానములనుంచి ఒకటి పోటీలేకుండా లభించుటము వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసుకు శుభసూచకముగా భావిస్తున్నారు

అనంతపురంలో 144 వ సెక్షన్ అమలు: విద్యార్థుల సమ్మె

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జనవరి 24 పాఠశాల ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మరి నిన్న టినుండి సమ్మె చేస్తున్నారు తరగతులకు హాజరవడము లేదు విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు శ్రీ గోవిందరాజులు గడ్డిబొమ్మను పేటి ఊరేగింపు వీధిలో దహనం చేశారు రిజర్వు పోలీసులతో పలు మేజస్ట్రేటు బొమ్మకొట్టిన తోటికి వంటనే వెళ్ళగా విద్యార్థులు అక్కడినుండి వెళ్ళిపోయారు

పట్టణ స్థలంలో రెండుకంటే ఎక్కువ మంది విద్యార్థులు సమి కూడటాన్ని, కర్రలు, ఆయుధాలు పట్టుకుని వుండటాన్ని 23వ తేదీ నుండి 15 రోజులపాటు నిషేధిస్తూ అనంతపురం తహసీల్దారు టవున్ లో 144 వ సెక్షన్ అమలును ప్రకటించారు.

ఆర్ట్సు కాలేజ విద్యార్థులు సమ్మె చేస్తున్నారని, నిన్న ఉదయం సమ్మె చేస్తున్న విద్యార్థులు మరికొంతమంది విద్యార్థులను, లెక్చరర్లను, పోలీసులను కొట్టారని, పట్టణ పోలీసులతో యూనివర్సిటీ వైస్‌ఛాన్సెలర్ గడ్డిబొమ్మను కాల్చివేశారని పోలీసులు రిపోర్టు చేశారు తరువాతనే తహసీల్దారు 144 వ సెక్షన్ ప్రకటించారు. కాలేజీముందు తదితర ముఖ్యస్థలాలలో కాపలాగా రిజర్వు పోలీసులను వుంచారు

నెల్లూరు కొత్త మునిసిపల్ కమిషనర్

హైదరాబాదు, జనవరి 28 మునిసిపల్ పరిపాలన మంత్రి అప్పిచ్చాంటు వెంకట్రాగారు శ్రీ సి. పాపిరెడ్డిని శ్రీ శ్రీ శ్రీ కమలవిమల్లాపాలే నెల్లూరు మునిసిపల్ కమిషనర్‌గా నియమించారు.

చెవిలో పిడిపక్కవుంది - మాసుక్కు తిరించు.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ పుష్య ఋ॥ చవితి 1962 సం॥ జనవరి 25 గురువారం గు॥ చవితి వ 9-33 ఉత్తర ఫల్గుణి పూర్తి॥ వర్జ్యం వ 12-8 ల 1-56 తు ఋ॥ పంచమి జనవరి 26 శుక్రవారం శు॥ పంచమి వ 12-11॥ ఉత్తర ఫల్గుణి ఉ 7-6, వర్జ్యం వ 4-30 ల 6-18 తు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపరి యప్రియము తన మనంబున కగు దా
కారుంబు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముం దెల్పన్
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ పుష్య ఋ॥ తదియ
గురువారం

అంతర్జాతీయ సహకారము

అంతర్జాతీయ సహకార సాధనకు, ప్రోత్సాహానికి శ్రీ రాక్ ఫెల్లర్ వదాన్యత సహాయంగా ఢిల్లీలో ఒక కేంద్రం స్థాపించబడింది. కేంద్ర తాలూకు భవనాలకు జపాను యువరాజు శంకుస్థాపన చేశారు డా॥ సి. డి. దేశ్ ముఖ్ ఈ కేంద్రం అధ్యక్షులుగా వుంటున్నారు. ఇప్పుడు దీని ప్రారంభోత్సవం జరిగింది రాష్ట్రపతికి కంటిజబ్బు చేసినందువల్ల ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ ప్రారంభోత్సవం చేశారు శ్రీ రాక్ ఫెల్లర్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రభృతులు ఈ కేంద్రం ప్రారంభోత్సవం చూశారు.

ఈ కేంద్రాన్ని స్థాపించడంలో ఉద్దేశ్యం గొప్పది. ఒక దేశం ప్రజల భావాలు, ఆలోచనలు ఇంకో దేశం ప్రజలు తెలుసుకొనడానికి, అట్లాగే అన్ని దేశాల ప్రజల భావాలు, ఆలోచనలు, తెలుసుకొనడానికి, అర్థం చేసుకొనడానికి ఈ కేంద్రం ప్రోది చేస్తుంది. ఈ రకమైన భావ పరివర్తనం పూర్వం నుంచీ లేదని కాదుగాని, అది ఇప్పుడు ఈ కేంద్రం ఆశిస్తున్నట్లు లేదు కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు, లేక, ఆయుధబలంతో కొన్ని ఇతర దేశాలను తమ క్రిందకు తెచ్చుకున్న దేశాలు తాముచెప్పిన దే సభ్యత, తాము అవలంబించిన దే ధర్మము, తమ మతమే మతము అనే ధోరణిలో వ్యవహరిస్తూ వచ్చాయి. అవతలి దేశాలు ఎంత సభ్యమైనవైనా ఐహికమైన అభివృద్ధిని చెందక చెందలేక అవస్థ పడుతున్నప్పుడు, ఆ దేశాలను ఆ అభివృద్ధి చెందిన దేశాలు న్యూనంగా చూస్తూ వచ్చాయి ప్రపంచంలో ఇదికూడా బహు సంఘర్షణలకు, ముఖ్యంగా భావ విషయకమైన సంఘర్షణలకు అచ్చమైన విజ్ఞానం అన్నా కూడా అనుమానాలకు దారి తీసింది. అప్పటి ప్రపంచ పరిస్థితులలో అది అట్లా వుండటం, ఆయా దేశాలకు సహజంగా కూడా కన్పించివుండవచ్చు కాని అందువల్ల ప్రపంచ భావనా పరిణామంలో వచ్చిన వక్రతలను గమనిస్తే అందుకు పెద్ద రాజ్యాల బాధ్యత ఎంత వున్నదీ అర్థం అవుతున్నది.

ఇప్పుడు ప్రపంచంలో పరిస్థితులు మారి పోతున్నాయి పూర్వం బానిస ప్రాంతాలుగా వున్న అనేక దేశాలు ఇప్పుడు స్వతంత్రం అవుతున్నాయి. ఆ దేశాలదృష్టి తమతమ స్వంత సభ్యతల మీదకు పోతున్నది కొన్ని చోట్ల ఆ ప్రాత సభ్యత పేరును, క్రొత్త భావాలను ప్రత్యాఖ్యానం చెయ్యడం కూడా జరుగుతున్నది ఇది ప్రపంచం యొక్క అభివృద్ధికి శుభప్రదమైన విషయం కాదు అట్లా అని ప్రాతనంతను తెగడవలసినపని లేదు. భూతకాలం నుండి కూడా నేర్చుకో వలసింది చాలా వుంటుంది. అట్లా అని వర్తమాన నూతన భావప్రపంచాన్ని నిరసించడంలో అర్థం లేదు. అందువల్లనే, ఇప్పుడు ఢిల్లీలో స్థాపించినటువంటి అంతర్జాతీయ కేంద్రాల అవశ్యకత ఈ పరిస్థితులలో ఎటువంటిదో చెప్పనవసరం లేకుండానే వ్యక్తం అవుతున్నది.

ఈ కేంద్రం స్థాపనకు శ్రీ రాక్ ఫెల్లర్ సహాయం చేశారు అంటే, ఐహికంగా అభివృద్ధి చెందివున్న దేశాలలోని వేధావులలో ఎటువంటి మార్పు వస్తున్నదో. అర్థం అవుతున్నది. అంతేగాక భారత దేశంలో ఈ కేంద్రాన్ని నెలకొల్పడంలో ఎంత ఔచిత్యం పాటింపబడిందో కూడా తేటతెల్లం అవుతున్నది భారత దేశం అతిపురాతనమైంది సర్వ పురాతనసభ్యతలకుభారత దేశం దాదాపు తల్లిదేశం వంటిది. అంతేగాక, బహు దేశాల, బహుజాతులసభ్యతలను సంస్కృతులను విచారధారను ఆకళించుకొని, తన దేశపు ధర్మముతో సమన్వయాన్ని కుదుర్చుకొని కూడా వుంది ఈ ధర్మ సమన్వయం భారతదేశంలో జరిగినట్లు మరి ఇంకొకచోట జరిగిందని చెప్పడానికి ఆస్కారం కన్పించదు "ఏకం విప్రా బహుధా వదంతి" అన్న మహావాక్యములో వున్న అర్థాన్నే గదా ఇప్పుడు ఎప్పుడు ప్రపంచం సాధించడానికి ప్రయత్నం చేస్తున్నది? అందుకేగదా ఇట్టి కేంద్రాలు మొదలైనవి ఏర్పడుతున్నది? అందువల్ల, ఈ కేంద్రాన్ని ఈ దేశంలో నెలకొల్పడం ఎంతో ఉచితమైన సంగతి అని వేరే చెప్పనవసరంలేదు.

ఈ కేంద్రం స్థాపనలో ఇతర దేశాల వైఖరిలో వస్తున్న మార్పుకూడా ద్యోతక మవుతున్నది. ఆ దేశాలు పూర్వంలాగా "అహమేవ పండితః" ధోరణిలో వ్యవహరించడం లేదు. ఆ ధోరణిని వదులుకుంటున్నాయి. అది పూర్తిగా వదలడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు, కాని అది వదలక తప్పదు. ఒకరికి ఒకరు ఉపదేష్టలై వుండేకాలం గడిచిపోయింది అందువల్లనే పరస్పర సహకారం, పరస్పర సహజీవనం ప్రధాన సిద్ధాంతాలు అవుతున్నాయి అవి యదార్థంలో రూపాన్ని పొందుతున్నట్లు చెప్పడానికి, ఈ "అంతర్జాతీయ కేంద్రం" వంటి సంస్థలు గుర్తులు.

విద్యార్థి కాల్పివేత

ఇరాన్‌లో ప్రదర్శనలు: విశ్వవిద్యాయలం మూత

టెహరాన్, జనవరి 28 ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణపడినగా కడోక విద్యార్థి కాల్పి చేయబడ్డాడు. పోలీసులు బేతాలతో కూడా మోదారు కొందరిని అరెస్టు చేశారు షిరాజ్ విశ్వవిద్యాలయంవద్ద ఈ ప్రదర్శనలు జరిగాయి మెహబాదీ అనుకూల ప్రతిపక్షం నేషనల్ ఫ్రంట్ ఆ దేశాన్ని సంచరించి నేడు దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు, సమ్మెలు జరిగాయి పరిస్థితి పరిశీలనకు మంత్రి మండలి సమావేశమైంది

పోలీసులు, సైనికులు, రాజధానిలో

అభివృద్ధి, ఐకమత్యం కాంగ్రెస్‌ద్వారానే సాధ్యం

రాజధాని ఓటర్లకు ఇందిరాగాంధీ విజ్ఞప్తి: స్వతంత్రపార్టీ 'బాధ్యతారహిత' నినాదాలపై విమర్శ

హైదరాబాద్, జనవరి 24

"కాంగ్రెసు స్థానమును ఆక్రమించి దేశమును ఆర్థికముగా అభివృద్ధి చేసి ఐకమత్యమును సాధించగలపార్టీ మరేదీ లేనందున దేశానికి కాంగ్రెసు తప్పనిసరి" అని మాజీ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు

నిన్న బాయంత్రం ఇక్కడి ఎన్నికల సభలో మాట్లాడుతూ కాంగ్రెసులో వున్న వాళ్లంతా దేశభక్తులని తేలు అభిప్రాయంగాదని అనుకున్నాగ

శ్రీమతి ఇందిరా గాంధీ ఇంకా ఇలా చెప్పారు "కాంగ్రెసు వాళ్లు కూడా మూడవమార్గులే తిప్పులు చేస్తూ వుండవచ్చును అయినప్పటికీ పంచశీలపై ఉజ్జ్వలమైన చరిత్రవుంది కాంగ్రెసు తిప్పులు చేసివుంటే, అంతకంటే తక్కువ తిప్పులుచేసిన పార్టీలు లేవని చెప్పవచ్చును

స్వాతంత్ర్యము వచ్చినతరువాత దేశం అమోఘంగా అభివృద్ధి అయింది ఇంతి స్వల్పకాలంలో అంత అభివృద్ధిని ఎక్కడ మూగాని సాధించిన విధ్వంసము చరిత్రలో కనబడదు

స్వతంత్ర పార్టీ ప్రశ్నలను రద్దు చేస్తామంటున్నారు అధికారంలోకి వచ్చే అవకాశము లేనివారు ఇష్టంవచ్చినట్లు ఏమైనా చెప్పవచ్చును వీరత్యాగఫలితముగా కాంగ్రెసు దేశములో ప్రజావాణి అయింది." అన్నారు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పల్లంరాజు సభకు అధ్యక్షత వహించారు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వందనసమర్పణ చేశారు

"భారతదేశంలో ప్రజాస్వామ్యం శైశవ దశలోవున్నా ఈ దేశంలో ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ పాశ్చాత్య రాజ్యాలలో కంటే ఎక్కువగా వుంది కార్మికులకు భారతదేశములో సమ్మె చేసే ఆయుధమువుంది, కమ్యూనిస్టు దేశాలలో ఇది నిషిద్ధము మన కమ్యూనిస్టులు ఎన్నడూ ప్రజలపక్షాన వుండకపోగా పరాయిదేశాల విధానాలను కార్యక్రమాలను కానీ కొట్టుతున్నారు పంకుచిత మతాభిమానముగల పార్టీల ప్రేరేపణవల్ల అక్కడక్కడ మతి కలహాలు రేగినా మొత్తముమీద దేశము 14 సంవత్సరాలలో శాంతి రాజ్యాభిముఖముగా పాగి సుస్థిరముగా వుందని చెప్పవచ్చు

ఇక హిందూ మహాసభ, జనసంఘం హైదరాబాద్‌లో ఇత్తేహాదుల్ ముస్లిమీన్ మతి విషప్రచారం చేస్తున్నాయి ఇది జాతికి శ్రేయస్కరం కాదు ఇల్లాంటి సంఘాలను వ్యక్తులను ఒక కంట కనిపెట్టి వుండటం అవసరం మతపక్షాల ప్రచారానికి మోసపోకుండా కాంగ్రెసుకు ఓటుచేయాలని కోరుతున్నాను అభివృద్ధిని భాగ్యమును సమకూర్చగల కార్యక్రమం ఒక్క కాంగ్రెసుకే వున్నది కష్టార్జితమైన స్వాతంత్ర్యము నిలబడాలంటే దేశము అభివృద్ధి కావలంటే కాంగ్రెసు దర్శకత్వము అవసరం అందుకవలసిన ఓట్లు ఇచ్చి కాంగ్రెసుపట్ల విశ్వాసాన్ని నిరూపించవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

ప్రాంతంలో పనర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ బి రాంజేవ్ శ్రీమతి ఇందిరాగాంధీకి స్వాగతము చెప్పారు

ఎముకలు కొరికే చలి

బొంబాయి, జనవరి 23 బొంబాయి పరిసరాలలో నేడుకూడా చలిగాలులు చెలరేగాయి నిన్నరాత్రి బొంబాయిలో చలి ఎముకలు కొరికేంత తీవ్రంగావుంది గత 26 సిల్లా కాలంలో ఇంతటి చలి ఎన్నడూ లేదు, కేరళ పట్టణ నిన్నరాత్రి హార్మల్ కన్నా 7° లు తగ్గింది

గస్తీ తిరుగుతున్నారు నేడు ఒక విద్యార్థి చదువుకోవడానికి కారణం అతనిపై ప్రదర్శకులు కాల్పులు జరపడమేనని పోలీసు లంటున్నారు

ధూప్పాయులు కమ్యూనిస్టులు కలిసి ఈ అల్లర్లు కేపారని శ్రీ ఎమ్ ఎస్ చెప్పారు కల్లోల కారకులతో కఠినంగా వ్యవహరించాలే, క్రొత్త విషయాలు కట్టిస్తామని, బదిలీపెట్టేదిలేదని హెచ్చరించారు దర్యాప్తు మరికేవరకు షిరాజ్ విశ్వవిద్యాలయం మూసివేయ బడుతుంది

కోడుమూరు నియోజకవర్గం

ముఖ్యమంత్రికి పోటీ లేకుండా చేసే ప్రయత్నం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

కర్నూలు, జనవరి 24 ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కోడుమూరు నియోజక వర్గంనుంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేయించడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నవని తెలుస్తున్నది అయితే ఈ ప్రయత్నాల ఫలితం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె విజయభాస్కర రెడ్డిగారి ధోరణి మీదనూ, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగా అభిప్రాయం మీదనూ ఆధారపడి వుంటుందని ఇక్కడి కాంగ్రెసువర్గాలు భావిస్తున్నాయి

కోడుమూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు పోటీగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషనులు దాఖలుచేశారు అందులో ఒకరు శ్రీ కె జగన్నాథం ఈయన కాంగ్రెసు అభ్యర్థిత్వం కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నారు. జిల్లా కాంగ్రెసు సంఘంలో వీరి దరఖాస్తును శ్రీ విజయభాస్కర రెడ్డి బలపరచారు సంజీవయ్య అధ్యక్షులవారి పాత్ర మిస్తేలేదు కాని చివరకు ఆ సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని బలపరచారు తరువాత కాంగ్రెసు అభ్యర్థిత్వం లభించనందువల్ల, శ్రీ కె జగన్నాథం ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషను వేశారు

ముఖ్యమంత్రితో పోటీకి నామినేషను వేసిన రెండవ అభ్యర్థి శ్రీ సుంకన్న వీరు గత ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ సంజీవయ్యతో పోటీచేసి ధరావతును కోల్పోయారు ఈ ఎన్నికలకు కమ్యూనిస్టు పార్టీవారు కోడుమూరు తమ అభ్యర్థి పేరును ప్రకటించలేదు కాని శ్రీ సుంకన్న స్వతంత్ర అభ్యర్థిగా నామినేషను దాఖలుచేశారు

కోడుమూరు నియోజకవర్గానికి వచ్చిన ఈ మూడు నామినేషనులు సక్రమంగా వున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు శ్రీ కె జగన్నాథం

నెహ్రూ ఢిల్లీ ప్రసంగం

పాక్ ప్రస్తక్తిరాలేదని కరాచీలోని భారత సమాచార కేంద్రం వివరణ

కరాచీ, జనవరి 24 శ్రీ నెహ్రూ గ్రీందటి ఆదివారంనాడు ఢిల్లీలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించి నప్పుడు పాకిస్తాన్ ప్రస్తావ ఏదీతేలేదని కరాచీలోని భారత సమాచార కార్యాలయం ప్రకటించింది

పాకిస్తాన్ కాశ్మీరు దురాక్రమణను ఖాళీచేయించడానికి కాను కొనసాగిస్తున్న శాంతియుత విధానాలు విఫలమయ్యే పక్షంలో భారతదేశం బలప్రయోగానికి దిగవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పినట్లు పాకిస్తాన్ ఆంగ్లదినపత్రిక ప్రకటించిన ఒకవార్తను ప్రస్తావించి భారత సమాచార కార్యాలయం పైవిధంగా పేర్కొన్నది

నేపాల్ రాజు కారుపై బాంబు ప్రయోగం

మహేంద్రకు నిరపాయం: అనేకుల అరెస్టు

ఖట్మాండూ, జనవరి 28

నేపాల్ రాజు మహేంద్రను జనక్‌పూర్‌కు తీసుకొనిపోతున్న కారుమీదికి ఒకబాంబు గిరవాటువేయబడ్డట్లు నిన్న మధ్యాహ్నం రాజభవనంనుంచి జారీచేయబడిన ఒక ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

ఈ సంఘటనవలో రాజుకు వివిధమైన హాని జరుగలేదని యీ ప్రకటన తెల్లడి చేసింది ఈ సందర్భంలో అనేక అరెస్టులుకూడా జరిగాయి

నేపాల్ రాజు "రాంజీ" ఆలయాన్ని సందర్శించిన తరువాత జనక్‌పూర్‌లో ఏర్పాటైన సభ్యాన సభకు బయలు దేరారు

పేలుడు వస్తువును గిరవాటు వేయటంద్వారా రాజుకు హాని కలిగించటానికి జాతీయ విద్రోహశక్తులకొన్ని యత్నించినట్లు యీ ప్రకటన పేర్కొన్నది

ఈ ప్రయత్నం "పూర్తిగా సఫలమైపోయిందని పేలుడు వస్తువులు దగ్గరపెట్టుకున్న కొందరు వ్యక్తులు అరెస్టుచేయబడ్డారనీకూడా యీ పత్రికాప్రకటనలో ఉంది పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

తరువాతి పొరపత్యానంలో ప్రసంగిస్తూ, ఒకచేప జాతీయ పునర్నిర్మాణం జరుగుతూ ఉండగా, పరాయి దేశంలో తిలదాచుకుంటున్న కొన్ని జాతీయ విద్రోహశక్తులు దేశంలో శాంతిభద్రతకు విఘ్నకరమైన పూనుకోవటం విచారకరమన్నారు

శ్రీ మహేంద్ర, జనవరి 17 నుంచి తూర్పు పశ్చిమ జిల్లాలలో పర్యటిస్తున్నారు

బిరాట్‌నగర్ నుంచి ఆయన నిన్న జనక్‌పూర్‌కు చేరుకున్నారు

ఈ సంఘటనపట్టుకుంచిన యితర వివరాలను యీ ప్రకటన ఉదహరించలేదు

రాజు పరివారంతో ప్రయాణం చేస్తున్న నేపాల్ దేశీయాంగమంత్రి డాక్టర్ తుల్సీగిరి, తరువాత విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, జాతీయ విద్రోహశక్తులు కొన్ని నేపాల్ సరిహద్దుల మీదుగా విధ్వంసకార్యములు పొగిస్తున్నాయన్న తమ పీర్యాదును యీ సంఘటన దృష్టాంతమన్నారు

"ఈ చర్యలను భారత అధికారులు అరికట్టాలి"

భారత, నేపాల్ సంబంధాలదృష్ట్యా, యిలాంటి కార్యకలాపాలు జరగకుండ భారత అధికారులు చూడాలని శ్రీ గిరి కోరారు

క్రిస్టియన్ అని వచ్చిన అభ్యంతరాన్ని తోసివేశారు

డోన్ నియోజక వర్గం

డోన్ నియోజకవర్గం నుంచి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డిగారిని కూడా ఏకగ్రీవంగా ఎన్నిక చేయించాలని, అలా చేయిందగలరని అయనకు బాగ్దానమిచ్చి, నామినేషను వేయించిన జిల్లా పెద్దలు కొందరు ప్రయత్నిస్తున్నారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనవరి 25 వ తేదీన (నామినేషనులు ఉప సంహరణకు తుదిరోజు) ప్రకటన జరిగితే అది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కోడుమూరు నియోజకవర్గం వారిచ్చే రిపబ్లిక్ దినోత్సవ కానుక కాగలదని కాంగ్రెసు వర్గాలవారందరూ భావిస్తున్నారు

శ్రీమతి యశోదారెడ్డి కర్నూలుకు మార్పు?

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి)

అనంతపురం, జనవరి 24 అనంతపురం జిల్లాలో పుట్టూరు, తాడిపత్రి నియోజకవర్గాల అభ్యర్థి కాంగ్రెసు అభ్యర్థులు పరస్పర ఒప్పందాల మీద, తమ నియోజకవర్గాలను మార్చుకున్నట్లు తెలుస్తున్నది ఇప్పుడు పుట్టూరు నుంచి శ్రీ టి రామచంద్రా రెడ్డి, తాడిపత్రినుంచి శ్రీ జల్లా సుబ్బారాయుడు పోటీచేస్తారు

అలాగే అనంతపురం లోకసభ స్థానానికి శ్రీమతి యశోదా రెడ్డి కాకపోతే ఉస్మాన్ అలీఖాన్ పోటీ చేస్తారని, కర్నూలు లోకసభ స్థానానికి శ్రీమతి యశోదా రెడ్డి పోటీచేయగలదని తెలుస్తున్నది.

పాక్ ప్రస్తక్తిరాలేదని కరాచీలోని భారత సమాచార కేంద్రం వివరణ

కరాచీ, జనవరి 24 శ్రీ నెహ్రూ గ్రీందటి ఆదివారంనాడు ఢిల్లీలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించి నప్పుడు పాకిస్తాన్ ప్రస్తావ ఏదీతేలేదని కరాచీలోని భారత సమాచార కార్యాలయం ప్రకటించింది

పాకిస్తాన్ కాశ్మీరు దురాక్రమణను ఖాళీచేయించడానికి కాను కొనసాగిస్తున్న శాంతియుత విధానాలు విఫలమయ్యే పక్షంలో భారతదేశం బలప్రయోగానికి దిగవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పినట్లు పాకిస్తాన్ ఆంగ్లదినపత్రిక ప్రకటించిన ఒకవార్తను ప్రస్తావించి భారత సమాచార కార్యాలయం పైవిధంగా పేర్కొన్నది

కాంగోలో సమితికి అదనపు సైన్యాలు

భారత్, మలయాలకు, ఇతర ఆఫ్రికా రాజ్యాలకు కార్యదర్శి ధాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, జనవరి 28

ఐక్యరాజ్యసమితి కాంగో కార్యక్రమానికి అదనపు సైన్యాలు కావాలని సమితి కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు అభ్యర్థించారు.

భారత్, మలయా, ఘనా, ఇథియోపియా బెల్జియం లైబీరియా, సియెర్రాలియోన్, స్వీడన్, టునీషియా ప్రతినిధి బృందాలకు నేడు వ్రాసిన లేఖలో శ్రీ థాంట్ ఈ విజ్ఞప్తిచేశారు

ఎలిజబెత్ విల్లో డిసెంబరులో జరిగిన పోరాటం మానివేసిన తరువాత కిటోబా సంప్రతింపులు జరిగిన తాటి కుండీ కాంగో పరిస్థితులలో అభివృద్ధి స్వష్టంగా కానవస్తున్నదని, కాంగో ఐక్యరాజ్య సమితి ప్రయత్నాలు మంచి ప్రాతిపదికపై విశ్వాసాత్మకంగా కొనసాగగలవని నేనూ నమ్మేస్తున్నట్లు కాను విశ్వసిస్తున్నాను కనీ విషయాన్ని అయా ప్రభుత్వాల కందచేయ వలసిందిగా శ్రీ థాంట్ ఈ లేఖలో అభ్యర్థించారు

